W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
2-6-2025





## జూన్ 2న అసెంబ్లీ వారీగా సాయంత్రం వేడుకలు

జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాయంత్రం 4గంటలకు జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్వహించు వేడుకలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

02

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టవలసిన కార్యక్ర మాలపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.



08

## అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ కార్మికులపై లేకపాయే

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ, ఆఫీస్ బేరర్ల సమావేశం, ఆదివారం ఎల్లన్న భవనంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిరేవంత్ రెడ్డి నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, సింగరేణి అటు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపుదలపై ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు.




07



03

# లైసెన్స్ లేకుండా లక్షల బిల్లులు!

## పుట్టగొడుగుల్లా పెరిగిన అనధికార హాస్టళ్లు

- విద్య పేరుతో వసతిగృహ వ్యాపారం!
- అనుమతి లేకుండా కోట్ల రూపాయల దందా
- విద్యార్థుల భద్రత గాలికొట్టిన వసతి గృహాల మాఫియా
- ఖమ్మంలో 200 హాస్టళ్లు -ఒక్కదానికి లైసెన్స్ లేదు!
- ఆడబిడ్డల భద్రత అడుగడుగునా ప్రశ్నార్థకమే!



### నియమావళి ఏమిటీ

పిల్లల హెూమ్స్, హాస్టళ్లు లైసెన్స్ లేకుండా నడపడం నేరం

3 సంవత్సరాల జైలు శిక్ష, రూ.50,000 జరిమానా విధించవచ్చు

అభ్యాస భవనాలు మాత్రమే వసతి కేంద్రాలుగా మారవచ్చు

భద్రతా సిబ్బంది, ఫైర్ సేఫ్టీ, సిసిటివీ తప్పనిసరి

ఖమ్మం, మహా

ఖమ్మం, మహా: ఖమ్మం నగర జీవన అవసరాలు, విద్యా అభ్యాసం, ఉపాధి కోసం ఊరు నుంచి తరలివస్తున్న యువత ఆధారపడాల్సిన హాస్టల్ వ్యవస్థ ఇప్పుడు చట్ట విరుద్ధంగా పుట్టగొడుగుల్లా విస్తరిస్తోంది. విద్యా సంస్థలు 'రెసిడెన్షియల్' పేరుతో కోట్ల రూపాయల వ్యాపారాన్ని నడుపు తున్నా, కనీస నిబంధనలు పాటించ కపోవడ మేగాక ప్రభుత్వ యంత్రాంగం సైతం మూగబో యింది. ఖమ్మం నగరంలోనే 200కి పైగా హాస్టళ్లు నిబంధనలు లేకుండా, ఎటువంటి లైసెన్సు లేకుండా నడుస్తున్న వైనం చూస్తే ఇది ఒక్క ఖమ్మం సమస్య కాదు, రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించిన విద్యా దోపిడీకి సాక్ష్యమవుతుంది.

## పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో రాష్ట్ర అవతరణ వేడుకలు



**ఖమ్మం, జూన్ 1, మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు పాలేరు నియోజకవర్గం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని (జూన్ 2) పురస్కరించుకుని సోమవారం ఉదయం 9గంటలకు కూసుమంచి క్యాంపు కార్యాలయంలో, ఉదయం 10గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ వేడుకలను నిర్వహించనున్నట్లు మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. కావున ఈ వేడుకలకు పాలేరు, ఖమ్మం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాలేరు నియోజవకర్గ ఆత్మ, మార్కెట్, సీడీసీ కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర ముఖ్యులు సకాలంలో హాజరై వేడుకలను విజయవంతం చేయవల్సిందిగా కోరారు. ఖమ్మం నగరంలోని గట్టయ్యసెంటర్ లోని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి కార్యాలయంలో రాష్ట్ర అవతణ దినోత్సవం వేడుకలు జరుగుతున్నాయని క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఖమ్మం లోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించనున్నాం. ఈ సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుంది. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు, అభిమానులు సకాలంలో హాజరు కాగలరని తెలిపారు.

# జూన్ 2న అసెంబ్లీ వారీగా సాయంత్రం వేడుకలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, జూన్ 1 మహా:** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాయంత్రం 4గంటలకు జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్వహించు వేడుకలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2న సాయంత్రం నాలుగు గంటలకు జిల్లాలోని ప్రతి నియోజక వర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుగుతాయని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో రాణి ఫంక్షన్ హాల్, వైరా నియోజకవర్గంలో మధిర రోడ్డులోని కమ్మవారి కళ్యాణ మండపం, మధిర నియోజకవర్గ పరిధిలో రిక్రియేషన్ క్లబ్, ఖమ్మం నియోజకవర్గంలో శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం, పాలేరు నియోజకవర్గం పరిధిలో టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ నందు వేడుకలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించి వేడుకల నందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే తన సందేశాన్ని అందిస్తారని, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మంజూరు చేసిన స్వయం ఉపాధి యూనిట్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో సాయంత్రం నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



**ఖమ్మం, జూన్ 1, మహా:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోన్నత ఉద్యమంలో అమరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలను ఈ సందర్భంగా మనమందరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, గాంధీజీ చూపిన అహింసా మార్గంలో శాంతియుత ఉద్యమాన్ని నడిపించి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారని నామ చెప్పారు. తాను 15వ లోక్‌సభలో పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని, దానికి అనుకూలంగా తానే మొట్ట మొదటి ఓటు వేశానని నామ వివరించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని, రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మీ, ఆసరా పెన్షన్లు పెంపు, కేసీఆర్ కిట్టు, కంటి వెలుగు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం వంటి పథకాల ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో మేలు జరిగిందని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం గురుకుల పాఠశాలలను పెద్ద సంఖ్యలో నెలకొల్పారని నామ పేర్కొన్నారు. కేసీఆర్ విజయవంతంగా అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణ సమాజంలో ప్రతి వర్గానికి ప్రాతినిధ్యం కల్పిస్తూ, అభివృద్ధికి దోహదపడే విధంగా కేసీఆర్ పాలన సాగిందని తన ప్రకటనలో నామ పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరలు, బస్తీ దవాఖానాలు, ఆర్‌టీసీ ద్వారా మెరుగైన రవాణా సేవలు అందిస్తూ తెలంగాణ రాష్ట్రం కొత్త ప్రస్థానానికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నాంది పలికిందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కేవలం ఉత్సవంగా కాక, అమరుల త్యాగాల గొప్పతనాన్ని స్మరించుకునే పర్వదినంగా, ఉద్యమ సంకల్పాన్ని నిలబెట్టే స్ఫూర్తిదాయక రోజుగా జరుపుకోవాలని మాజీ ఎంపీ నామ బీఆర్ఎస్ శ్రేణులు,అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు.

## గోవిందాపురం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా ఉమ్మినేని బాబు ఎన్నిక

**బోనకల్,జూన్1 మహా:** బోనకల్ మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా ఉమ్మినేని బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు ఉప కార్యదర్శిగా ధరంపురి పుల్లయ్య, జనరల్ సెక్రెటరీగా ఏసు పోగు బాలకృష్ణ, కోశాధికారి కాకనబోయిన సుబ్బారావు, ఎస్.కె నాగుల్ మీరా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామకోటేశ్వర , మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, ఎస్ఎస్సిఎల్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, యువజన నాయకుడు ఉమ్మినేని రమేష్,కళ్యాణపు నాగేశ్వరరావు. బ్రహ్మం. లక్ష్మీనారాయణ. స్వామి దాసు. నాయకులు. కార్యకర్తలు. పాల్గొన్నారు.



## జర్నలిస్టు జానీపాషాకు టిడబ్ల్యూజేఎఫ్ పరామర్శ

**ఖమ్మం, జూన్ 1 మహా:** టిడబ్ల్యూజేఎఫ్ నాయకుడు, ఆంగ్లపత్రిక రిపోర్టర్ షేక్ జానీ పాషా తండ్రి షేక్ అఫ్జల్ మియా అనారోగ్యంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నాయకత్వం అఫ్జల్ మియాను ఆదివారం పరామర్శించారు. టిడబ్ల్యూజేఫ్ జిల్లా బాధ్యులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్ లు అఫ్జల్ మియా ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను కోరారు. జానీ పాషా కు ధైర్యం చెప్పి ఓదార్చరు. జానీ పాషా కు ఫెడరేషన్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏదైనా సమస్య ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పరామర్శించిన వారిలో టిడబ్ల్యూజేఫ్ జిల్లా నాయకులు వెగినాటి మాధవరావు, మానుకొండ రవి కిరణ్, ఆవుల శ్రీనివాస్, కొమిరె వెంకటేశ్వర్లు, అర్షద్ పఠాన్ తదితరులు ఉన్నారు.

# లైసెన్స్ లేకుండా లక్షల బిల్లులు!



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగర జీవన అవసరాలు, విద్యా అభ్యాసం, ఉపాధి కోసం ఊరునుంచి తరలివస్తున్న యువత ఆధారపడాల్సిన హాస్టల్ వ్యవస్థ ఇప్పుడు చట్ట విరుద్ధంగా పుట్టగొడుగుల్లా విస్తరిస్తోంది. విద్యా సంస్థలు 'రెసిడెన్షియల్' పేరుతో కోట్ల రూపాయల వ్యాపారాన్ని నడుపుతున్నా, కనీస నిబంధనలు పాటించకపోవడమేగాక ప్రభుత్వ యంత్రాంగం సైతం మూగబోయింది. ఖమ్మం నగరంలోనే 200కి పైగా హాస్టళ్లు నిబంధనలు లేకుండా, ఎటువంటి లైసెన్సు లేకుండా నడుస్తున్న వైనం చూస్తే ఇది ఒక్క ఖమ్మం సమస్య కాదు, రాష్ట్రవ్యాప్తంగా వ్యాప్తించిన విద్యా దోపిడీకి సాక్ష్యమవుతుంది. శ్రీచైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలేని హాస్టల్స్ నిర్వహించటం, ఫీజుల పేరుతో కోట్లు వసూలు చేయటం విచిత్రం కాదు %–% కానీ వాటిని ఎవరూ ప్రశ్నించకపోవటం అసలు ప్రశ్న. పిల్లల భద్రత, మహిళల సురక్షిత వసతి, అగ్ని ప్రమాద నియంత్రణ వంటి అంశాలు పూర్తిగా విస్మరించబడ్డాయి. కలెక్టరేట్ నుండి లైసెన్స్ పొందాల్సిన ప్రాథమిక నిబంధనలు ఖాళీ గాలిలో కలిసిపోయాయి. చిన్న ఫీజుతో లైసెన్స్ పొందవచ్చు అనే సౌకర్యం ఉన్నా ఎందుకు సంస్థలు దానిని తీసుకోవడం లేదు? వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు ఎందుకు కనీస తనిఖీకి ముందుకు రావడం లేదు? ఖమ్మం నగరానికి నిత్యం వలస వస్తున్న విద్యార్థులు, ఉద్యోగార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని 'వసతి అవసరం' పేరుతో హాస్టల్ మోడల్ ఒక పెద్ద వ్యాపారంగా మారింది. గత 5 సంవత్సరాలలో నగరంలో కనీసం 200 హాస్టళ్లకు పైగా ఏర్పడ్డాయని అధికారిక లెక్కలేమైనా అంచనాలు చెబుతున్నాయి. అయితే ఈ హాస్టళ్లలో ఒక్కదానికి కూడా చట్టబద్ధమైన లైసెన్స్ లేదు. ప్రభుత్వం 2014లో రూపొందించిన "హాస్టల్స్, చిల్డ్రన్ హోమ్స్ (రెగ్యులేషన్) చట్టం" ప్రకారం, వసతి గృహాన్ని నడపాలంటే జిల్లా కలెక్టర్ నుంచి లైసెన్స్ తప్పనిసరి. అయితే అటువంటి దరఖాస్తులు, నమోదు ప్రక్రియలను ఖచ్చితంగా పాటించిన హాస్టళ్లు నగరంలో కనిపించడమే లేదు. శ్రీ చైతన్య, నారాయణ, త్రివేణి, కృష్ణ వేణి, న్యూ విజన్, రేజోనేన్స్, ఎస్.ఆర్ లాంటి పెద్ద విద్యాసంస్థలు, రెసిడెన్షియల్ విధానంలో విద్య అందిస్తోందన్న పేరుతో అనుమతి లేకుండా హాస్టళ్లు నడుపుతూ కోట్ల రూపాయల ఆదాయం సంపాదిస్తున్నా, మునిసిపల్, రెవెన్యూ, పోలీసు శాఖలు ఏమీ చేయడం లేదు. ఇవి విద్యా సంస్థల పేరుతో మస్కా వేసిన రియల్ ఎస్టేట్ లాబీలే అని అనిపిస్తోంది.

ఈ హాస్టళ్లలో నిబంధనల మేరకు అడ్మిషన్ ఫారమ్‌లు, విజిటర్ లాగ్ రిజిస్టర్లు, సి సి టి వీ వ్యవస్థలు, ఫైర్ సేఫ్టీ మెకానిజాలు, భద్రతా సిబ్బంది ఉండాల్సిన అవసరం ఉంది. కానీ కనీస భద్రతా ప్రమాణాలూ పాటించని వీటి పరిస్థితి అగ్నిప్రమాదాలు, లైంగిక వేధింపులు వంటి ప్రమాదాలకు బానిస చేస్తున్నాయి. ప్రైవేట్ హాస్టల్ నడిపే ప్రతి వ్యక్తి రూపాయల 3,000 రుసుముతో కలెక్టర్ కార్యాలయానికి దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులో హాస్టల్ పేరు, స్థలం, భవన అనుమతి పత్రాలు, యజమాని వివరాలు, పోలీస్ వెరిఫికేషన్, భద్రతా ఏర్పాట్ల వివరాలు ఉండాలి. లైసెన్స్ మంజూరు అయితే అది మూడు సంవత్సరాల పాటు చెల్లుతుంది. కానీ ఈ విధానాన్ని పట్టించుకునే వారే లేరు.



## ప్రైవేట్ విద్యా సంస్థల హాస్టల్ దోపిడీ

సాధారణంగా ఒక్క హాస్టల్ కోసం విద్యార్థులు గరిష్ఠంగా రూ. 6,000 నుండి 12,000 వరకూ ఫీజు చెల్లిస్తున్నారు. ఖమ్మం నగరంలో కనీసం 200 హాస్టళ్లు నడుస్తున్నాయన్న గణన ఆధారంగా నెలకు కనీసం రూ. 5 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఇవన్నీ నేరుగా యాజమాన్య ఖాతాల్లోకి వెళ్లుతున్న డబ్బులు. పన్నులు? లైసెన్సులు? సిబ్బంది పే రిజిస్ట్రేషన్లు? ఏదీ లేదు.

## మహిళల హాస్టళ్ల పరిస్థితి మరింత ప్రమాదకరం.

మహిళా హాస్టళ్ల పేరుతో నడుస్తున్న వసతి కేంద్రాల్లో సెక్యూరిటీ లేదు, సీసీ టీవీ లేదు, రెసిడెంట్ మేనేజర్ కూడా నియమించలేదు. కొన్ని చోట్ల మగవాళ్లు హాస్టల్ మేనేజ్మెంట్ వహిస్తున్న పరిస్థితులు కనిపించాయి. ఇది హింస, వేధింపుల, లైంగిక దుర్వినియోగానికి తలుపులు తెరుస్తోంది.

## ప్రభుత్వానికి విజ్ఞప్తి - చర్యలు అవసరం

* జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖలు తక్షణమే సమీక్ష జరిపించాలి
* అనుమతులేని హాస్టళ్లను గుర్తించి సీజ్ చర్యలు తీసుకోవాలి
* విద్యా సంస్థల ముసుగులో నడుస్తున్న హాస్టళ్లపై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి
* ప్రత్యేకంగా మహిళా హాస్టల్స్ పై సోషల్ వెల్ఫేర్ శాఖ నిఘా ఏర్పాటు చేయాలి.
* సంకల్పం లేకుంటే చట్టాలు శూన్యం.

చట్టాలు ఉన్నప్పటికీ అవి అమలు కావాలంటే సంకల్పం అవసరం. ఖమ్మం లాంటి జిల్లాలో విద్యార్థుల భద్రత, హక్కులు కాపాడాలంటే ప్రభుత్వం చురుగ్గా వ్యవహరించాలి. ప్రజా ఆరోగ్యం, ప్రాణ భద్రతకు సంబంధించి ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోకపోతే, ఈ హాస్టల్ దందా మరింత విస్తరించే ప్రమాదం ఉంది.



# రాష్ట్ర వ్యాప్త కమిటీలతో పరుగులు పెడుతున్న ఆర్‌పివి

## ఆర్‌పీవీ సంస్థ నూతన కమిటిలు అదరహో...

- గల్లి నుంచి డిల్లీ వరకు శాంతియుత ఉద్యమాలు.. వేగంగా విస్తరిస్తున్న ఆర్పివి సంస్థ
- సమీప మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా లో పాగా వేసిన ఆర్పివి..
- ముస్లిం హక్కుల పోరాటం కోసం సయ్యద్ సాదిక్ అలీతో మేము సైతం...
- డోర్నకల్ నియోజక వర్గ ఇంఛార్జి గా జహంగీర్ నియామకం..
- మరిపెడ బంగ్లా ఆర్ పి వి నూతన కార్యవర్గంను అభినందించిన సయ్యద్ సాదిక్ అలి

**ఖమ్మం, జూన్ 01, మహా:** ముస్లిం మైనా రిటీ హక్కుల సాధన కోసం, వక్ఫ్ భూముల రక్షణ కోసం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక వడివడిగా అడుగులు ముందుకు వేస్తూ వస్తుంది.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక అంతర్భాగమైన ముస్లిం మైనార్టీల ఐక్యవేదికతో ఖమ్మం జిల్లాలో ఇప్పటికే పాలేరు నియోజకవర్గం కమిటీల నియామకం జరగగా, ఖమ్మం నగరంతో పాటు ఇతర నియోజకవర్గాలలో కమిటీల ఏర్పాటు శరవేగంగా జరుగుతుంది. ఇందులో భాగంగానే సమీప జిల్లా అయిన మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాలో నూతన కమిటీనీ నియమించి ఆ కమిటీకి డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా జహంగీర్ ను రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి నియమించారు.. అనంతరం సయ్యద్ సాదిక్ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించే విధంగా తమ సంస్థ ముందుకు సాగుతుందని అన్నారు.. ముఖ్యంగా ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం, కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చెందిన హక్కులను హరిస్తుందని ఆరోపించారు. హక్కుల సాధన కోసం ప్రతి ముస్లిం మైనార్టీ యువత నడుంబించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు.. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ద్వారా తమ హక్కులను సాధించుకునేందుకు శాంతియుత, గాంధేయ మార్గంలో తమ సంస్థ పయనిస్తుందని పేర్కొన్నారు.. 33 జిల్లాలలో పూర్తిస్థాయిలో కమిటీలు వేసి ముస్లిం మైనార్టీల హక్కులను సాధించుకునేందుకు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో శాంతియుతంగా జరిగే కార్యక్రమాల కార్యచరణకు శ్రీకారం చుట్టబోతున్నామని ఆయన అన్నారు.. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గ నూతన కమిటీలు అన్ని నియోజకవర్గాలకు ఆదర్శప్రాయమని ఆయన అన్నారు.. నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా అప్సర్, మహమ్మద్ బషీర్ ఖాన్, గౌరవ సలహాదారులు సయ్యద్ సర్వర్, మహమ్మద్ ఫయాజ్ ఖాన్, ఉపాధ్యక్షులు పఠాన్, మక్బూల్ ఖాన్,



సహాయ కార్యదర్శి షేక్ యాకుబ్ పాషా, కోశాధికారి షేక్ మున్నీ, కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ అక్బర్ , షాబుద్దీన్, జాకీర్ హుస్సేన్ శ%శీ%షుద్దీన్, అహ్మద్, హుస్సేన్, అక్బర్, పెంటు సాహెబ్, ఖాజా, యాకుబ్ పాషా లను నియమించారు. అనంతరం నూతన కమిటీ బాధ్యులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు..

# నేడు పోటు ప్రసాద్ స్మారక స్తూపావిష్కరణ




**ఖమ్మం, జూన్1, మహా:** అమరజీవి భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ స్మారక –స్తూపావిష్కరణ సోమవారం 10 గంటలకు నిర్వహించనున్నట్లు సిపిఐ ఖానాపురం హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ నేడొక ప్రకటనలో తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు కమ్యూనిస్టులో పనిచేసి పలు ఉద్యమాలకు నాయకత్వం వహించిన పోటు ప్రసాద్ స్మారక స్తూపాన్ని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ శాసన సభ్యుడు పువ్వాడ నాగేశ్వరరావు ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి –సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, నగర కార్యదర్శి ఎస్కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్,– మహ్మద్ సలాం, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ తదితరులు పాల్గొంటారని గాంధీ తెలిపారు. ఖానాపురం హవేలీ ఏరియా సిపిఐ మహాసభ ఈనెల రెండున సోమవారం ఉదయం 11 గంటలకు పాత –మమత మెడికల్ కళాశాల రోడ్డులోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో జరుగుతుందని ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు



**ఖమ్మం, జూన్ 1, మహా:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్ని వర్గాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో కొనసాగుతున్న అన్యాయాలను చూసి సహించలేక తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవిని త్యజించి 2001లో టీఆర్ఎస్ స్థాపించారన్నారు.మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గాన్ని కేసీఆర్ అనుసరించి మహోద్యమాన్ని నిర్మించారని ,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల ఆకాంక్షను సాకారం చేశారని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అభివృద్ధి,సంక్షేమం రెండు కండ్లుగా మహానేత కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారన్నారు.పాతబడిపోయిన రాష్ట్ర ప్రధాన పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని అధునాతనంగా, అద్భుతంగా కట్టించి, దానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు.నగరం నడిబొడ్డున, సచివాలయానికి సమీపాన 125 అడుగుల మహనీయులు అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ నెలకొల్పడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.నేరాలను అరికట్టేందుకు,ప్రజల భద్రతకు అధునాతన సాంకేతిక విలువలతో కూడిన పోలీస్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు

# మంత్రి తుమ్మలకు రైతులు వినతి



**కామేపల్లి, మహా:** కామేపల్లి మండలంలో సాగునీటి సమస్య పరిష్కరించాలని మండల రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు విన్నవించారు. మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామానికి చెందిన నల్లమోతు రవిబి కవిత దంపతుల కుమార్తె కుమారుడి,ఫంక్షన్ కు మంత్రి తుమ్మల ఆదివారం హాజరయ్యారు. అనంతరం రైతులు తుమ్మల నాగేశ్వరావును మండలంలో చెరువులకు నీరు అందే విధంగా కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి మండల వ్యాప్తంగా సాగునీరు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వనాధపల్లిలో వడ్డే తులిశమ్మకు వర్ధంతి

**కారేపల్లి, మహా:** వైరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ అత్త వడ్డే తులిశమ్మ ప్రధమ వర్ధంతి ఆదివారం విశ్వనాధపల్లిలో ఘనంగా నిర్వహించారు. తులిశమ్మ చిత్రపటానికి మాజీ జెడ్పిటిసిలు బాణోత్ దేవ్లా నాయక్, ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు ,సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు అజ్మీర వీరన్న, తాతా వెంకటేశ్వర్లు, సీపిఐ (ఎం) మండల కమిటీ సభ్యులు వల్లభినేని మురళి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వడ్డే తులిశమ్మ సేవలను నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో ముత్యాల వెంకటప్ప రావు, ఖమ్మం హాస్టల్ అసోసియేషన్ నాయకులు నల్లమోతు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, చెరుకుమల్లి నిర్మల, వడ్డే పద్మావతి, నున్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లో నేడు సెలవు దినం ప్రకటించాలి



**ఇల్లెందు , మహా:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 తేదీ నాడు సింగరేణి కార్మికులకు సెలవు దినం గా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర నాయకు డు సూర్య వంశీ శుక్లాల్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు గత ప్రభుత్వం టిఆర్ఎస్, బిఆర్ఎస్ పదేళ్లపాటు అధికారంలో కొనసాగిన అప్పటి గుర్తింపు సంఘం గా ఉన్న టీ బిజీకేఎస్ తో కార్మికులకు ఒరిగిందేమీ లేదనీ పైగా కార్మికులకు అబిర్భావ దినోత్సవం రోజున సెలవు దినం ప్రకటించకపోవడం సిగ్గుచేటఅన్నారు. రాష్ట్రం సాధనకై సింగరేణి కార్మికుల కృషి ఎనలేనిదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున సింగరేణి కార్మికులకు జూన్ 2 న సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సుమారుగా 30, వేల మంది ప్రైవేట్ కాంటాక్ట్ కార్మికులు పనిచేస్తున్నందున ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారందరికీ హై పవర్ కమిటీ వేతనాలను సింగరేణిలో అమలు చేయించాలి అన్నారు. కేంద్ర ప్రభుత్వంఆధీనంలోనడుస్తున్నబొగ్గు పరిశ్రమలలోకోల్ ఇండియాలో హై పవర్ కమిటీ వేతనాలు చెల్లిస్తున్నారనీ అది బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమైందన్నారు. సింగరేణి కార్మికులు అనేక సమస్యలత తో ఇబ్బందుల కు గురవుతు న్న పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. సింగరేణిలోగుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు వైఫల్యం చెందాయన్నారు.

## ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులను ప్రకటించిన యాజమాన్యం





**ఇల్లెందు, మహా:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నందు ఉత్తమ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. ఈ సంద ర్భంగా ఉత్తమ అధికారి ఉత్తమ ఉద్యోగులు పురస్కారాలకు ఎంపిక కాబడిన ఉద్యోగులను ఏరియా జనరల్ మేనేజర్ విసం కృష్ణయ్య అభినందనలు తెలియజేశారు. ఉండం బ్రహ్మం అడిషనల్ మేనేజర్ కె..ఓ.సి ఏరియా ఉత్తమ అధికారిగా వీరిని కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సెంట్రల్ ఫంక్షన్ లో సన్మానము చేయబడుననీ తెలిపారు. షైక్ అలియాజ్గర్ హెడ్ ఓవర్ మ్యాన్ జె.కె.5.ఓ.సి. (ఉత్తమ ఉద్యోగి,ఉద్యోగ పురస్కారానికి ఎంపిక కాబడిన ఉద్యోగులను స్థానిక బ్లాక్ డైమండ్ స్టేడియం నందు నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జి.ఎం విసం కృష్ణయ్య చేతుల మీదుగా సన్మానించి, ప్రశంస పత్రాలు అందచేస్తారు. ఉద్యోగులంత వారి కుటుంబ సభ్యులతో హాజరు కాగలరని తెలియజేశారు.

# మనమే ఈ దేశ మూల వాసులం

**బామ్ సేఫ్ సిఈసి**




**ఖమ్మం జూన్ 1, మహా:** ప్రస్తుతం ఓ బి సి లు, ఎస్సీలు, ఎస్టీలు గానే కాకుండా మతం మార్చుకున్న ముస్లిం మైనార్టీలు సైతం ఈ దేశ మూల వాసులు, డిఎన్ఏ టెస్ట్ ద్వారా శాస్త్రీయంగా నిరూపితమైన వాస్తవమైన విషయం మనమే ఈ దేశం మూల నివాసులం అని బామ్ సేఫ్ కేంద్ర కమిటీ ( సి ఈ సి ) సభ్యులు నల్లా శ్రీధర్ స్పష్టం చేశారు. మహత్తరమైన సాంఘిక జీవనం , అద్భుతమైన నాగరికత తో విలసిల్లిన హరప్పా నిర్మాణ కర్తలం, భూమిపుత్రులం , ద్రావిడ జాతి వారం కూడా మనమే అలాంటి మనం సంఖ్యాకారీత్యా అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ బానిసలుగా , బాధితులుగా ఉండటం విద్య నుండి దూరం కావటం ఒక ముఖ్య కారణం అని చెప్పారు. ఆదివారం ఖమ్మం నగరంలోని టిటిడిసి సమావేశ మందిరంలో ఒక్కరోజు బామ్ సేఫ్ కేడర్ శిక్షణ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇతర దేశాల నుండి వలస వచ్చిన ఆర్యులు మన జీవన విధానాన్ని మన నాగరికతను ధ్వంసం చేసి , మళ్లీ మనం యుద్ధం చేయకుండా కుల వ్యవస్థను , మనుధర్మాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. చరిత్ర ను చదవటంతో పాటు అవగాహన చేసుకోవాలి , దానితోపాటు మన బానిసత్వాన్ని , మన వెనుకబాటు తనాన్ని వదిలించుకో దలుచుకున్న ప్రతి ఒక్కరూ గణతంత్ర వ్యవస్థనుండి రాజ్యాల వ్యవస్థ వరకు కొనసాగిన చరిత్రను , ఆర్యుల కుట్రను అవగతం చేసుకోవటం ఎంతో అవసరమన్నారు. వీటన్నిటితో పాటు సమాంతరంగా బామ్ సేఫ్ ఆలోచన విధానం గ్రహించాలని , మరో సామాజిక ఉద్యమానికి బాటలు వెయ్యాలని పిలుపునిచ్చారు.

రాజీ పడే జాతి అంతమవుతుందని , సమస్యల పరిష్కారానికి యుద్ధం చేసే జాతి తన మనుగడతోపాటు చరిత్రను లికిస్తుందన్నారు. బామ్ సేఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు విజయ కుమారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు తల మానికం వంటి మహా జనపదాలు మాతృ స్వామిక తత్వంతో నిజమైన వసుదైక కుటుంబం వలే జీవిస్తుంటే స్త్రీలకు ఎలాంటి విలువలు లేని మనుధర్మ శాస్త్రాన్ని , కులాన్ని మన మీద రుద్దిన విదేశీ ఆర్యులు మూల నివాసులమైన మనలను రాజ్యాధికారానికి దూరం చేశారని , బానిసలుగా పడి , జీవించే విధంగా మనలను మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు క్యాన్సర్, ఎయిడ్స్ , కరోనా కంటే ప్రమాదకరం మనువాదమని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు పాలకులుగా ఉన్న మనం నేడు పాలితులుగా దేనికి ఉన్నాము అనేది తెలుసుకోవాలంటే ముందుగా మనం చరిత్రను చదువుకోవాలని , చదువుకోవటమే కాకుండా క్షుణ్ణంగా తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. తొలుత సామాజిక ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి , నివాళులు అర్పించారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి సహకారంతో జరిగిన కార్యక్రమంలో బామ్ సేఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా పెద్దన్న , సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా,నాయకులు ప్రమీల, త్రివేణి ,భవాని ,సరోజని ,లక్ష్మి ,లలిత, కల్పన,స్వాతి, మేఘన, కృష్ణవేణి, బహుజన జేఏసీ నాయకులు బానోతు బద్రు నాయక్, మీగడ రామారావు, రవి, సోమ్లా, సైదులు నాయక్, వీరన్న, మురళి,శ్రీనివాస్,నాగరాజు, మాతృనాయక్, సంజీవరావు, పగిడిపల్లి నాగేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియా బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించిన జిఎం



**ఇల్లెందు, మహా:** ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన పత్రిక సమీక్షా సమావేశంలో మే నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం కృష్ణయ్య తెలిపారు. మే-2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.10 లక్షల టన్నులకు గాను 2.71 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 87 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 1.57 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.42 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా ఆర్.సి.హెచ్.పి ద్వారా 0.54, ఇల్లందు ఏరియా లో మొత్తం 2.54 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందన్నారు. మే నెలలో 41 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామనితెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 6.20 లక్షల టన్నులకు గాను 5.27 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 85 శాతం లో ఉన్నామన్నారు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధితఅధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# దేశీయ వంట నూనెల పంట సాగుకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలి



వైరా, మహా: కేంద్ర ప్రభుత్వం ముడి వంట నూనెలు దిగుమతి సుంకం 10 శాతం తగ్గింపు ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని, దేశీయ వంట నూనెలు పంట సాగుకు అవసరమైన ప్రోత్సాహం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో సంక్రాంతి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన పామాయిల్ సాగు రైతులు సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ  ఇప్పటి వరకు ముడి వంట నూనెలు దిగుమతి సుంకం 27.5 శాతం, రిఫైనరీ ఆయిల్ పై అని రకాల సుంకాలు కలిపి 37.5 శాతం విధించిన కేంద్ర ప్రభుత్వం  శుక్రవారం ముడి వంట నూనెల పై బేసిక్ దిగుమతి సుంకం 10 శాతం తగ్గింపు చేయడం వల్ల పామాయిల్ సాగు రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఇటీవల రెండు వేల రూపాయలు ధర తగ్గింది అని మరో రెండు మూడు వేల రూపాయలు కోత పడే అవకాశం ఉందని అన్నారు, దేశీయ అవసరాలకు అనుగుణంగా పామాయిల్ తోపాటు, సన్ ఫ్లవర్, సోయాబీన్, గ్రౌండ్ నాట్  సాగు విస్తీర్ణం పెంచేందుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి అని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రం లో రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో పామాయిల్ సాగు చేస్తున్న రైతులు పై ఎగుమతి, దిగుమతి సుంకం ప్రభావం చూపుతోంది అని తెలంగాణ ప్రభుత్వం పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు ధర పడిపోకుండా అని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు, పామాయిల్ టన్ను మద్దతు ధర ఇరవై వేల రూపాయలు తక్కువ కాకుండా ప్రభుత్వం నిర్ణయం చేయాలి అని అన్నారు. సమావేశంలో తెలంగాణ పామాయిల్ సాగు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, గోపవరం సోసైటి డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, నామా శ్రీనివాసరావు, వడ్లమూడి మధు,యనమద్ది రామకృష్ణ,, తోట నాగేశ్వరరావు, మాడపాటి రాజేష్, తదితరులు పాల్గొన్నారు

## రేపు ఎల్లుండి నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పర్యటన



మధిర, మహా: మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమ మంగళవారాల్లో మధిర నియోజకవర్గం లో పర్యటించనున్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. అనంతరం చింతకాని మండలం కు చేరుకొని రూ 25 కోట్ల అంచనా తో చింతకాని నుండి కొనిజర్ల వరకు రహదారి విస్తరణ పనులకు డిప్యూటీ సీఎం భూమి పూజ చేయనున్నారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు మధిర మండలం మార్టూరు గ్రామంలో నూతనంగా రూ.26.07 కోట్ల అంచనా తో నిర్మించనున్న 33/11 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్కు భూమి పూజ చేయనున్నారు. అనంతరం మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని రాత్రి బస చేస్తారు. 3న మంగళవారం ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామానికి చేరుకొని అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభిస్తారు. అనంతరం ములుగుమాడు నుండి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడి నుండి తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయం వర్గాలు వివరాలు వెల్లడించారు.




# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్

ఇల్లెందు , మహా: కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి అధ్యక్షతన నిర్వహించిన ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కొరకు కార్మికుల శ్రమను మరింత దోచిపెట్టినందుకు కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లనుతీసుకురావడం దుర్మార్గమైంద నిఅన్నారు. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు, సామాజికభద్రత, చట్టబద్ధహక్కులు కల్పించాలని,కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్,స్కీం వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈడిమాండ్ల పరిష్కారం కోసం జూలై 9న జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని ఐ.ఎఫ్.టి.యు పిలుపుని స్తుందని అన్నారు. ఈసమావేశంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శులు ఎండి. రాసుద్దీన్,ఎన్.సంజీవ్, కొండపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,గౌని నాగేశ్వరరావు,డి.ప్రసాద్, నాయకులు కొప్పుల శ్రీనివాస్,యాసారపు వెంకన్న,గడ్డం నాగేష్,మంకెన వెంకటేశ్వర్లు,కే .వాసు,ఆదెర్ల అంజయ్య,రావూరి ఉపేందర్ రావు, తొగర సామేల్,రామిశెట్టి నరసింహారావు, ఎనగంటి రమేష్, ఏ.మంగీలాల్,కూరాకుల నరసింహారావు, డి. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్గుల వెంకటరామిరెడ్డికి ఘన సన్మానం



లి గృహ నిర్మాణ సంస్థలో 41 ఏళ్ల విశిష్ట సేవలు.

లి రాష్ట్ర స్థాయి యూనియన్ నేతగా ప్రస్ఫుటం.

వైరా, మహా: మ్మం జిల్లా వైరా పట్టణంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజినీర్లు %డ% వర్క్ ఇన్స్పెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభ ఉత్సాహంగా, గౌరవంతో కూడినదిగా జరిగింది. ఈ సభ రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సేవలందించి పదవీ విరమణ పొందిన హౌసింగ్ అసిస్టెంట్ ఇంజినీర్ బొగ్గుల వెంకటరామిరెడ్డికి అంకితమైంది. వారి సేవలను గుర్తించేందుకు యూనియన్ నిర్వహించిన ఈ కార్యక్రమం ఉద్యోగులకు ప్రేరణగా నిలిచింది. అభినందన సభలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, "గృహ నిర్మాణ సంస్థలో వర్క్ ఇన్స్పెక్టర్‌గా మొదలైన వెంకటరామిరెడ్డి సేవా ప్రయాణం అసిస్టెంట్ ఇంజినీర్‌గా కొనసాగింది. నిబద్ధతతో, పట్టుదలతో, పేదల కోసం నిజమైన సంకల్పంతో పనిచేశారు. రాష్ట్ర స్థాయిలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించడమే కాకుండా, ఉద్యోగ సంఘం అభివృద్ధికి తానిచ్చిన కృషి మరువలేనిది" అని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, గృహనిర్మాణ సంస్థ యూనియన్ రాష్ట్ర నాయకులు, ఉద్యోగులు, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. పదవీ విరమణ పొందిన బొగ్గుల వెంకటరామిరెడ్డి, ఆయన సతీమణి పద్మావతిని వేడుకగా సన్మానించారు. అభినందన సభలో రాష్ట్ర అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గువ్వా రవీందర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ అధికారి ఎస్సీ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్సీ శేఖర్ రెడ్డి, కంది రవీందర్ రెడ్డి, యూనియన్ నాయకులు కే.వెంకన్న, లింగయ్య గౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ కార్మికులపై లేకపాయే

- తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జీతాలపై ప్రకటన చేయాలి
- కార్మికులకు ఇచ్చిన హామీ18 నెలలు దాటిన నెరవేర్చని ప్రభుత్వం
- రేవంత్ రెడ్డి  ప్రభుత్వం కార్మికుల వేతనాలపై దృష్టి సారించాలి

**ఇల్లెందు, మహా:** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ, ఆఫీస్ బేరర్ల సమావేశం, ఆదివారం ఎల్లన్న భవనంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిరేవంత్ రెడ్డి నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, సింగరేణి అటు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపుదలపై ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 18 నెలలు దాటిన, కనీస వేతనాల జీవోను అమలు చేయడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచుతానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి వారి జీతాలపై కనీసం నోరు మెదపటం లేదన్నారు. పట్టణాలకు దీటుగా ఈరోజు గ్రామపంచా యతీలలో రోజుకు 300 ఇచ్చి పొద్దుందాక పని చేయించు కుంటున్నారని అన్నారు. ఈ వేతనాలతో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంవల్ల నిత్యవసర వస్తువులు కొనుక్కోలేకపో తున్నారని దీని మూలాన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న కార్మికుల ఎడల కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల నాడు అనేక హామీలు ఇచ్చి ఈరోజు గద్దెనెక్కిన తర్వాత అందాల పోటీలు పెట్టి అప్పులు చేసి వజ్రాల కిరీటాలు బహుమతులు ఇస్తూ మురిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్మికుల వేతనాల పెంపుదలపై నిర్ణయం తీసుకోకపోతే కార్మికులు ఉద్యమాలకు సిద్ధమవుతారని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్ వై గోపాలరావు సహాయ కార్యదర్శి రూప భాస్కర్ పి సతీష్ కోశాధికారి పాయం వెంకన్న పాల్గొన్నారు.




# కరాటే క్రీడాకారులతో ఉల్లాసంగా పాల్గొన్న ఎంపీ

**ఖమ్మం, మహా:** ఆటలు ఆడడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పెంపొందుతాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రులు స్వర్గీయ వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ఖమ్మం వర్తక సంఘం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన నేషనల్ ఛాంపియన్ షిప్ -2025 కరాటే పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కరాటేను కూడా క్రీడలలో భాగంగానే చూడాల్సి ఉంటుందని,ఇందులో బాగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎంతో మంది కీర్తి గడించిన వారున్నారన్నారు.చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని,శ్రద్ధ చూపాలని, ఇందులో కూడా చక్కని భవిష్యత్తు ఉందని విద్యార్థులకు ఉద్బోధ చేశారు.ఖమ్మంకు చెందిన పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన షూటింగ్ లో విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.మేఘన, సానియా మీర్జా,నిఖత్ జరీనా వంటి ప్రముఖ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని బాలికలు ఆయా క్రీడల్లో రాణించాలని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.కరాటే నేర్చుకోవడం చాలా మంచిదని స్వీయరక్షణకు ఇది దోహదపడుతుందని చెప్పారు.కరాటేలో సుధీర్ఘ అనుభవం గడించిన, వివిధ పోటీలలో విశేష ప్రతిభ చూపి ఎన్నో మెడల్స్ సాధించిన జల్లెల శ్రీనివాసరావు సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే-డూ అకాడమీ ఇండియా పేరుతో,మా తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏటా హైదరాబాద్, వరంగల్,ఖమ్మం నగరాలలో పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బాలబాలికల కరాటే పోటీలను కొద్దిసేపు తిలకించి వారిని మరింత ఉత్సాహపరిచారు,ప్రోత్సహించారు,పోటీలలో ప్రతిభ చూపిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్జి కే.మురళీమోహన్,సినీ హీరో రణధీర్,సినీ నిర్మాత తాజ్, ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకుడు తోట వీరభద్రం,పోలీస్ ఇన్స్పెక్టర్ స్వామి తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన పాలకులు

**ఖమ్మం , మహా** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమై 11 సంవత్సరాలు పూర్తయింది ఇప్పటిదాకా పరిపాలించిన పాలకులందరూ రాష్ట్రాన్ని ప్రజల ఆకాంక్షలను తగ్గ అభివృద్ధి జరపకపోగా రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చారని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆవేదన వెలబుచ్చారు ఆదివారనాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో గుమ్మడి నరసయ్య పాల్గొని ప్రసంగిస్తూ నీళ్లు నిధులు నియామకాల కోసం అనేక దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలుపోరాడి ప్రత్యేక తెలంగాణ సాధిస్తే ఈ 11 ఏళ్లుగా పాలిస్తున్న పాలకులు ప్రజల ఆకాంక్షల అనుగుణమైన అభివృద్ధి చేయలేదన్నారు. ఏ లక్ష్యసాధన కోసం ప్రజల నడిచారు ఆ లక్ష్యాన్ని సాధించకపోగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాలా తీయించారని ఆయన అన్నారు ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే ఈ రాష్ట్ర ఆర్థిక వనరులన్నీ రాష్ట్రానికే వాడుకునే సౌకర్యం ఉంటుందని సంతోషపడ్డ ప్రజలకి ఆ ఫలితం దక్కలేదన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 75 వేల కోట్లతో అప్పుతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం ఈరోజు ఆరు లక్షల 70 వేల కోట్లకు చేరుకుందని ఇన్ని లక్షల కోట్లు అప్పు చేసిన ఏ సమగ్రమైన సంపూర్ణమైన అభివృద్ధిని ఏ రంగంలో సాధించకపోవడం విషాదం ఆయన అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా చేపట్టాలి

### కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు



**నేలకొండపల్లి, జూన్ 1 మహా:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా చేపట్టాలని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో పాలేరు లో మంజూరైన ఇళ్ల ను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. లబ్దిదారులు ఎవరి మాట వినవద్దని ఆయన సూచించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి, క్యాంపు కార్యాలయం ఇంచార్జీ దయాకర్ రెడ్డి సూచనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కొంత మంది ఇళ్ల నిర్మాణం కు సంబంధించి సుతారీ మేస్త్రీలను, ఇతరత్రా వాట" కూడ " వారే మాట్లాడి లబ్దిదారులను ఇబ్బంది పెడుతున్నారని తెలుస్తుందని అన్నారు. అలా చేయటం వలన లబ్దిదారులకు ఆర్థిక భారం పడుతుందని అన్నారు. ప్రతి పక్షాలకు అవకాశం ఇవ్వకుండా ఇళ్ల నిర్మాణాలు పారదర్శకంగా ఉండేలా చూడాలని అన్నారు. ఎవరైనా అలా ఒత్తిడి చేస్తే మంత్రి క్యాంపు కార్యాలయం లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక దృష్టి తో రాష్ట్రంలోనే పాలేరు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంతో యువత కు అండగా ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి పై సోషల్ మీడియాలో ఆసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. తప్పుడు ప్రచారం చేస్తు సహించేది లేదని హెచ్చరించారు.

## కళారత్న పంజాల ఐలయ్యకు ఘన సత్కారం

**ఖమ్మం, మహా:** మంచి ఉపాధ్యాయుడిగా విద్యారంగంలో, ప్రముఖ కవిగా సాహిత్య రంగంలో తనదైన ముద్ర వేసిన పంజాల ఐలయ్యకు కళారత్న అవార్డు లభించడం గర్వకారణం. రూరల్ మండలంలోని మంగళగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఆయన, సాహిత్య రంగానికి చేస్తున్న సేవలను గుర్తిస్తూ హైదరాబాద్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ కళారత్న పురస్కారాన్ని అందజేయడం స్ఫూర్తిదాయకం. ఈ పురస్కారం ఆయన కృషికి, కళలకు అందించిన పునాదులకు అందమైన గుర్తింపుగా నిలుస్తోంది. హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో కళారత్న పురస్కార ప్రదానం రూరల్ మండల పరిధిలోని మంగళగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి మరియు రచయిత అయిన పంజాల ఐలయ్యను హైదరాబాద్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఘనంగా సత్కరించింది. ఆదివారం నగరంలోని త్యాగరాజ గాన సభలో ఏర్పాటు చేసిన ఘనమైన కార్యక్రమంలో 'కళారత్న అవార్డు'ను ఆయనకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి మెగా హెల్పింగ్ ఫౌండేషన్ డైరెక్టర్ శిరీష రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఉన్న పోలీసు ఉన్నతాధికారి రామ్ దాస్ తేజావత్ నాయక్, హెల్త్ అడ్వైజర్ అను ప్రసాద్, సినీ నటుడు పృథ్వీ రాజ్, సినీ ఆర్టిస్ట్ సునీత, సీరియల్ నటుడు ప్రేమ్ ప్రసాద్, నైనా రుద్ర శ్రీనివాస్ హాజరై పంజాల ఐలయ్యకు కళారత్న అవార్డును అందజేశారు.





# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

## : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 1 (మహా):** జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయా శాఖల వారీగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పురస్కరించుకొని ఉదయం 9.45 నిమిషములకు గంటలకు ప్రగతి మైదానంలో అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ పతాక ఆవిష్కరణ పోలీసుల గౌరవ వందనం ఉంటుందని తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభబింభించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి అన్నారు. అనంతరం ముఖ్య అతిథి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో అమలు చేసిన, చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై శకటాలను ప్రదర్శించబడతాయి అని తెలిపారు. అన్ని శాఖలు ఆ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు ఐదు నియోజకవర్గాలలో తెలంగాణ సాంప్రదయాలు ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు, నియోజకవర్గ అభివృద్ధిపై సందేశాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు గ్రామాల వారీగా చేపట్టనున్న రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతీ మండలంలో నిర్వహించే సదస్సులపై రెండు రోజుల ముందుగా ఆయా గ్రామాలకు సమాచారం ఇవ్వాలని, అప్లికేషన్ తో పాటు ఇవ్వాల్సిన పత్రాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సదస్సులు నిర్వహించాలని తెలిపారు. సదస్సులు నిర్వహించే చోట హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, అప్లికేషన్ ఫారాలు ఇతర కావాల్సిన సామగ్రిని అందుబాటులో ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అప్లికేషన్ పూర్తిగా పక్కా సమాచారంతో నింపాలని తెలిపారు. ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షించాలని స్పష్టం చేశారు. భూములకు సంబంధించి వచ్చే అప్లికేషన్ వివరాలు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసి దానిలో నమోదు చేయాలని పేర్కొన్నారు. అప్లికేషన్ లు ప్రతి అంశం చక్కగా రాయాలని అప్లికేషన్ స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రిసీవ్డ్ కాఫీ అందజేయాలని, వారి కోసం ప్రత్యేకంగా సిబ్బంది నియమించి రాయించాలని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేసే సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు.